## శిథిలావస్థలో నాగులపల్లి పాఠశాల
### భయంతో బిక్కుబిక్కుమంటున్న విద్యార్థులు





**సదాశివపేట వాస్తవ తెలంగాణ**సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నాగులపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలచినుకు వానకే చిత్తడిగా మారిన పాఠశాల. భయం తో బిక్కుబిక్కుమంటూ పాఠశాల కు వస్తున్న విద్యార్థులు. ఆందోళన లో తల్లిదండ్రులు. ఇది ప్రాథమిక పాఠశాల నాగులపల్లి దుస్థితి. గత సంవత్సరం 22 మంది విద్యార్థులు ఉన్న పాఠశాల ను కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు దాతల సహాయంతో విద్యార్థులకు కావాల్సిన అన్ని వసతులు కలిపించారు. మండలం లో కూడా నాగులపల్లి పాఠశాల కు ప్రత్యేక గుర్తింపు తెచ్చారు.బదిలీ పైన వెళ్లిన కలెక్టర్ గారి చేతులమీదుగా పాఠశాల కరపత్రాలు విడుదల చేసి ఔరా అనిపించుకున్నారు. ఉపాధ్యాయుల ఉత్సాహం , తల్లిదండ్రులు, గ్రామస్థుల సహకారంతో 22 మంది విద్యార్థులు ఉన్న పాఠశాల సంఖ్య 47 మంది కి పెంచారు. కానీ తల్లిదండ్రులలో ,ఉపాద్యాయులలో ఒకటే భయం ఎక్కడ పాఠశాల కూలిపోతుందో అని, వర్షం పడితే చాలు విద్యార్థులను తల్లిదండ్రులు పాఠశాల కు పంపడం లేదు. ఇటీవల బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు ఎంతోమంది ప్రైవేట్ పాఠశాల కు చెందిన విద్యార్థులను పాఠశాలలో చేర్పించి సంఖ్యను పెంచినప్పటికీ శిథిలావస్థలో ఉన్న భవనాల కారణంగా వర్షం పడితే చాలు విద్యార్థులను పంపడానికి తల్లిదండ్రులు వెనుకంజ వేస్తున్నారు. దీంతో వర్షం పడ్డ రోజు ఉపాధ్యాయులు బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీయాల్సి వస్తుంది. వర్షాకాలం ఉన్న రోజులు విద్యాబోధనకు ఆటంకం కలుగుతుందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల మరమ్మత్తులతో పాటు నూతన పాఠశాల భవనాలు నిర్మించింది కృషి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు కోరుతున్నారు

## గుమ్మడిదల మండలంలో జోరుగా వరి నాట్లు



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజక వర్గం గుమ్మడిదల మున్సిపాలిటీలో వరి నాట్లు వేయడం ఊపందుకుంది. మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం, దోమడుగు, కేసీఆర్ కాలనీ, మంబాపూర్, అనంతారం, కానుకుంట, నల్లవల్లి తదితర గ్రామాలలో వ్యవసాయదారులు వరినట్లు వేస్తున్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన వ్యవసాయ కూలీలు రూ.300 నుండి రూ 800 వరకు కూలి తీసుకుంటూ వరి నాట్లను వేస్తున్నారు.వర్షాలు పడి పంటలు బాగా పండాలని రైతులు కోరుకుంటున్నారు.

## జర్నలిస్ట్ అనిల్ కుటుంబాన్ని
### పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి





**కరీంనగర్ జులై 26** పితృ వియోగానికి గురైన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ప్రైమ్ 9 న్యూస్ చానెల్ రిపోర్టర్ సిరిసిల్ల అనిల్ కుమార్ కుటుంబాన్నిజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. అనిల్ కుమార్ తండ్రి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి శనివారం అల్గునూరు గ్రామంలోని అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మరణానికి దారితీసిన పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. నర్సయ్య మృతిపై ఆయన తీవ్ర సంతాపం ప్రకటిస్తూ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఇంచార్జీ గోపు మల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, ముక్కిస రత్నాకర్ రెడ్డి, సిరిసిల్ల బాలయ్య తదితరులు ఉన్నారు.

# సిగాచి ఫ్యాక్టరీ దుర్ఘటన బాధితులకు న్యాయం కోరుతూ
# తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు:



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:**
సంగారెడ్డి జిల్లాలోని సిగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఫ్యాక్టరీలో 2025 జూన్ 30న సంభవించిన ఘోర పేలుడులో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు, గాయపడిన వారికి న్యాయం చేయాలని కోరుతూ రిటైర్డ్ సైంటిస్ట్ కలపాల బాబు రావు తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ పిల్, బాధితులకు సత్వర న్యాయం, పరిహారం, మరియు భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా నివారించడానికి పటిష్టమైన భద్రతా చర్యలను డిమాండ్ చేస్తుంది.ప్రధాన డిమాండ్లు:పరిహారం తక్షణమే చెల్లింపు: పేలుడులో మరణించిన 54 మంది కార్మికుల కుటుంబాలకు (వీరిలో 8 మంది గల్లంతైనవారు కూడా ఉన్నారు) మరియు గాయపడిన 28 మంది కార్మికులకు తెలంగాణ ముఖ్యమంత్రి (జూలై 1, 2025 నాటి ప్రకటన) మరియు సిగాచి కంపెనీ (జూలై 2, 2025 నాటి పత్రికా ప్రకటన) ప్రకటించిన పూర్తి పరిహారాన్ని వెంటనే చెల్లించాలని పిల్ కోరిందివిచారణ వేగవంతం చేసి, నిందితులను అరెస్టు చేయాలి: ఈ దుర్ఘటనపై నమోదైన %ఖీ×=% 184/2025 కేసు విచారణను భానూర్ పోలీస్ స్టేషన్ నుండి నిష్పక్షపాత పోలీసు అధికారులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందానికి ) బదిలీ చేయాలని, నేరపూరిత నిర్లక్ష్యానికి కారణమైన సిగాచి ఇండస్ట్రీస్ యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఉన్నత స్థాయి కమిటీ నివేదిక వెంటనే విడుదల చేయాలి: ముఖ్యమంత్రి జూన్ 30, 2025న ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ నివేదికను వెంటనే విడుదల చేసి, సిగాచి కంపెనీ బాధ్యతను, నేరాన్ని నిగ్గుతేల్చాలని కోరారు.భద్రతా ప్రోటోకాల్స్‌లో సంస్కరణలు: పారిశ్రామిక దుమ్ము పేరుకుపోవడం వల్ల కలిగే ప్రమాదాలను గుర్తించాలని, ప్రస్తుత కర్మాగార నిబంధనల ప్రకారం తప్పనిసరి ప్రమాద విశ్లేషణలు లేకపోవడాన్ని సరిదిద్దాలని, మరియు భారతదేశ భద్రతా ప్రోటోకాల్‌లను %చీఖీూ% 652 వంటి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మార్చాలని పిల్ లో స్పష్టం చేశారు.దుర్ఘటన వివరాలు %డ% ప్రస్తుత పరిస్థితి:సిగాచి ఫ్యాక్టరీలో 2025 జూన్ 30 ఉదయం 9:20 గంటలకు రెండు శక్తివంతమైన పేలుళ్లు సంభవించాయి. ఈ ఘటనలో 54 మంది కార్మికులు మరణించారు (వీరిలో 8 మంది గల్లంతైనవారు ఉన్నారు) మరియు 28 మంది గాయపడ్డారు. సిగాచి కంపెనీ ప్రెస్ రిలీజ్ ప్రకారం 143 మంది కార్మికులు ఉన్నారని పేర్కొన్నప్పటికీ, వాస్తవానికి 163 మంది కార్మికులు ఫ్యాక్టరీలో ఉన్నారని, సెక్యూరిటీ గేట్ వద్ద ఉన్న రిజిస్టర్లు, సీసీటీవీ రికార్డులు దీనిని ధృవీకరిస్తాయని పిల్ లో పేర్కొన్నారు. గల్లంతైన 8 మంది కార్మికులకు సంబంధించి, వారి మృతదేహాలు లభ్యం కానప్పటికీ, వారిని మరణించినవారిగానే ప్రకటించి పరిహారం అందించాలని పిల్ కోరింది. వారికి రూ. 15 లక్షల మధ్యంతర పరిహారం చెల్లించినట్లు కంపెనీ తెలిపింది. అయితే, మరణించిన ఇతర కార్మికుల కుటుంబాలకు రూ. 1 లక్ష, గాయపడిన వారికి రూ. 50 వేలు తాత్కాలిక పరిహారం ప్రకటించినప్పటికీ, పూర్తి పరిహారం అందలేదని పిల్ లో పేర్కొన్నారు. చాలా మంది మరణించిన కార్మికులు ఉత్తర భారతదేశంలోని ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన వారని, వారికి సరైన సమాచారం గాని, మద్దతు గాని లభించడం లేదని పిల్ ఆవేదన వ్యక్తం చేసింది.ఈ దుర్ఘటన కెమికల్ రియాక్టర్ పేలుడు కాదని, మైక్రోక్రిస్టలైన్ సెల్యులోస్ (%వీజజ%) తయారీ ప్రక్రియలో ఉపయోగించే స్ప్రే డ్రైయర్‌లో దుమ్ము పేలుడు (%జశీఎఎబర్‌అఎశ్రీవ ఱబర్ జుఞజూశ్రీశీంఱశీఅ%) వల్లే జరిగిందని నివేదికలు చెబుతున్నాయి. సిగాచి ఇండస్ట్రీస్ వారి మెటీరియల్ సేఫ్టీ డేటా షీట్ (%మీూఖా) వీజజ%ని "పేలుడు ప్రమాదం లేదు" అని తప్పుగా పేర్కొందని, ఇది అంతర్జాతీయ ప్రమాణాలకు (%చీఖీూ% 654) విరుద్ధమని పిల్ లో స్పష్టం చేశారు. గత 35 సంవత్సరాలుగా తెలంగాణ ఫ్యాక్టరీల డైరెక్టర్ %వీజజ%ని మండే దుమ్ము ప్రమాదంగా గుర్తించడంలో విఫలమవడమే ఈ దుర్ఘటనకు దారితీసిందని పిల్ పేర్కొంది.పిటిషనర్ కలపాల బాబు రావు నేపథ్యంపిటిషనర్ కలపాల బాబు రావు పర్యావరణ న్యాయం కోసం సుదీర్ఘకాలంగా కృషి చేస్తున్నారు. వందకు పైగా ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ (%జు×ూ%) నివేదికలను విశ్లేషించి, వాటిలోని లోపాలను, ప్లాజియరిజాన్ని బహిర్గతం చేశారు. "సైంటిస్ట్స్ ఫర్ పీపుల్" అనే సమూహాన్ని స్థాపించి, పారిశ్రామిక ప్రమాదాలపై నిపుణుల విశ్లేషణను, ప్రభావిత వర్గాలకు మద్దతును అందిస్తున్నారు. 2024 ఆగస్టులో సంగారెడ్డి జిల్లాలోని %వాదీ% ఆర్గానిక్స్ లిమిటెడ్ లో జరిగిన రియాక్టర్ పేలుడుకు సంబంధించిన నిపుణుల కమిటీలో కూడా ఆయన సభ్యుడు. ఈ పిల్ పూర్తిగా ప్రజా ప్రయోజనాలకు సంబంధించినదని, గతంలో జరిగిన %వాదీ% ఆర్గానిక్స్ (సంగారెడ్డి) మరియు ఎసెంటియా అడ్వాన్స్‌డ్ సైన్సెస్ (అనకాపల్లి) వంటి ప్రమాదాలలో పరిహారం చెల్లింపు తీరును పిల్ లో ఉదహరించారు. అనకాపల్లి ఘటనలో పరిహారం చెక్కులను వెంటనే పంపిణీ చేసిన విషయాన్ని ( సిగాచి కేసులో జాప్యాన్ని ప్రశ్నించారు.ప్రార్థనఈ దుర్ఘటనలో బాధితులకు పూర్తి, సత్వర న్యాయం జరగాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా పటిష్టమైన భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని పిల్ కోర్టును కోరింది.

# మేడ్చల్ కోర్టు ఆవరణలో అదనపు కోర్ట్ భవనల
# సముదాయ ప్రారంభోత్సవ కార్యక్రమం.

**మేడ్చల్ వాస్తవ తెలంగాణ**
గత సంవత్సరం డిసెంబర్ నెల 2024 లో మేడ్చల్ జిల్లాలోని అత్వెల్లి కోర్టును మేడ్చల్ కోర్టులో అదనపు భవన నిర్మాణల సముదాయల కోసం సుమారు 90 లక్షల నిధులతో మేడ్చల్ కోర్టులో శంఖుస్థాపన జరిగిన విషయం విధితమే,ఇట్టి భవన నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన చేపట్టి న్యాయ సేవలను అందించే క్రమంలో శనివారం రోజున కోర్టు సముదాయలను ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హై కోర్టు మరియు అడ్మినిస్ట్రేటివ్ జడ్జి – మేడ్చల్ మల్కాజ్గిరి డిస్ట్రిక్ట్ న్యాయమూర్తి అభినందన్ కుమార్ శావలి మరియు తెలంగాణ హైకోర్టు జడ్జి విజయసేన్ రెడ్డి ముఖ్య అతిధులుగా విచ్చేసి ప్రారంభం చేయడం జరిగింది,ముఖ్య అతిధులను ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఎస్.ఎన్. శ్రీదేవి అధ్యక్షతన మరియు కోర్ట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించి మరియు మంగళ వాయిద్యాల నడుమ పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలకడం జరిగింది.అనంతరం అత్వెల్లి కోర్టు భవన సముదాయ శిలా ఫలకాన్ని ఆవిష్కరణ మరియు రిబ్బన్ కట్ చేసి హాల్ లో ఏర్పాటు చేసిన సభ స్థలంలో జ్యోతి ప్రజ్వలన చేసి వందేమాతర గేయంతో ప్రారంభించి మాట్లాటడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిధులు అయిన తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి అభినందన్ కుమార్ శావలిని మరియు తెలంగాణ హైకోర్టు జడ్జి విజయసేన్ రెడ్డిని మేడ్చల్ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చీదు హనుమంత్ రెడ్డి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బొమ్మ వినోద్ కుమార్ గారు ,బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి శ్రీ సింగి రెడ్డి లింగ రెడ్డి గారు న్యాయమూర్తులను సన్మానించడం జరిగింది,ఈ సందర్భంగా హై కోర్టు న్యాయమూర్తి అభినందన్ కుమార్ శావలి మరియు విజయసేన్ రెడ్డి మాట్లాడుతూ అత్వెల్లిలోని కోర్టును మేడ్చల్ కోర్టుకు తరలించడం చాలా ఆనంద దయాకమని,ఇక నుండి అత్వెల్లి కోర్ట్ సేవలు ఇక్కడే జరుగుతాయని,ఇంత త్వరగా నిర్మాణాన్ని పూర్తి చేసే విధంగా కృషి చేసి కోర్ట్ బార్ అసోసియేషన్ సభ్యులను ఈ సందర్భంగా అభినదించడం జరిగింది.మేడ్చల్ కోర్టు ఆవరణలోనే అత్వెల్లి కోర్ట్ కాంప్లెక్స్ సేవలను అందిస్తుందని ఆశా భావం వ్యక్తం చేసారు.జనగణమన గేయంతో ముగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జడ్జిలు,న్యాయమూర్తులు,మేడ్చల్ అదనపు కలెక్టర్, శివా అసోసియేట్స్ తాళ్ళపల్లి శివకుమార్,జూనియర్ న్యాయ వాదులు,కోర్టు సిబ్బంది,జిల్లా పోలీస్ యంత్రాంగం పాల్గొనడం జరిగింది.






